
బొమ్మ
మధుబాబు

# బొమ్మ

రచన

మధుబాబు

Bomma

(Serialized by Swathi Weekly)

By

MADHU BAABU

Published by:

SRI SRINIVASA PUBLICATIONS

AT Agraharam, Guntur- 522 004

Phone; 0863- 2357945

Edition: July 2008

Cover Design:

N.V. Ramana

This book is digitized and brought to you by Kinige Digital Technologies Pvt. Ltd.

Visit Kinige at www.kinige.com

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# బొమ్మ

సిటీ సెక్యూరిటీ కన్సల్టెంట్స్... ఎనిమిది అంతస్థుల భవనం ముందు కారు ఆపి నీరెండ వెలుగులో మిలమిలా మెరిసిపోతున్న ఆ నేమ్‌బోర్డువంక చూశాడు వాత్సవ.

అతనికి తెలియకుండానే పెదవులమీదికి పరిగెత్తుకు వచ్చిందొక చిరునవ్వు. సిటీలోనే కాదు... దేశం మొత్తం పాపులర్ అయిందా పేరు.

సంస్థను స్థాపించిన తొలినాళ్ళల్లో వారానికి ఇద్దరు లేక ముగ్గురు కస్టమర్స్ మాత్రమే కనిపించేవాళ్లు.

ఇప్పుడు?? అపాయింట్‌మెంట్ తీసుకున్నా, ఒకటి రెండు వారాలు వెయిట్ చేయాల్సిన పరిస్థితి క్రియేట్ అయిపోయింది. దేశ జనాభా పెరుగుతోంది. జనాభాతోపాటు సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి.

పిస్టల్ అంటే ఎలా వుంటుందో తెలియదు ఒకనాటి ప్రజలకు ... అటువంటివారికి ఇప్పుడు ఆర్.డి.ఎక్స ఎక్స్‌ప్లోజివ్స్ బాంబు పేలుళ్ళు గురించి అవగాహన వచ్చేసింది.

ఒంటికి ఆముదం వంటి ఆయిల్‌ని పూసుకుని, ఎవరూ గుర్తుపట్టకుండా ముఖానికి బొగ్గుమసి వంటి నలుపురంగు వేసుకుని, చప్పుడు కాకుండా గోడలకు కన్నాలు తవ్వి దొంగతనాలు చేసే రోజులు ఎప్పుడో వెళ్ళిపోయాయి.

ఇంటి యజమాని మాదిరి సూటిగా ఇంట్లోకి వచ్చి, రివాల్వర్‌ని చూపించి, యజమానుల కళ్ళముందే నిలువు దోపిడీ చేసే రోజులు వచ్చేశాయి.

ఎవరి ఒంటి మీదైనా చేయి వేయడానికి వందసార్లు ఆలోచించే పరిస్థితికి బదులు, మంచినీళ్ళు తాగినదానికంటే అతి తేలికగా ప్రాణాలు తీసే అలవాటు బలం పుంజుకుంది.

విషవృక్షం మాదిరి వికృతంగా ఎదిగిపోతోంది నేర ప్రపంచం.....ఎవరూ ఊహించని రీతిలో నేరాలు దినదిన ప్రవర్ధమానమౌతున్నాయి.

ఎందుకు ఇలా జరుగుతోంది? నీతి, నియమాలకు తిలోదకాలు ఎందుకు ఇవ్వబడుతున్నాయి?

నేమ్‌బోర్డు వంక చూసిన రెండో క్షణంలో తన మనస్సులో మెదిలిన ఆ ఆలోచనలను తలుచుకునేసరికి మరింత పెద్దది అయింది వాత్సవ పెదవులమీద ప్రత్యక్షం అయిన చిరునవ్వు.

చేసేందుకు చేతినిండా పని లేకపోయినా, చేయవలసిన పనిని చేయకుండా ఎగ్గొట్టడానికి నిర్ణయించుకున్నా, అటువంటి ఆలోచనలే వస్తాయి. ఐడిల్ మైండ్ ఈజ్ డెవిల్స్ వర్క్‌షాప్....అని ఊరికే అన్నారా!

క్లచ్‌ని నొక్కి గేర్ మార్చి, గురగురలాడుతున్న కారును ముందుకు పోనిచ్చాడు వాత్సవ. పరుగు పరుగున వచ్చిన వాచ్‌మేన్‌కి సైగ చేసి పార్కింగ్‌లో ఆపాడు.

"వాసంతి మేడమ్ వచ్చి గంటన్నరపైన అయింది సార్" డోర్ దగ్గిర నిలబడుతూ చెప్పాడు వాచ్ మేన్.

"శ్యామ్‌సుందర్ రాలేదా?" కిందికి దిగి కారు కీస్‌ని అతనికి అందిస్తూ అడిగాడు వాత్సవ.

"నిన్న సాయంత్రం ఎవరో ఫ్రెండ్స్ వస్తే వాళ్ళతో కలిసి వెళ్ళి పోయారు సార్... ఇంతవరకూ రాలేదు" వినయంగా సమాధానం చెప్పాడు వాచ్‌మేన్.

రెండు చేతులను ప్యాంటు జేబుల్లో పెట్టుకుని ఛక్‌ఛక్‌మని శబ్దం వచ్చేలా అడుగులు వేస్తూ వేగంగా ఎలివేటర్ దగ్గిరికి పోయాడు వాత్సవ.

వాసంతి అతని సెక్రటరీ...శ్యామ్‌సుందర్ అతని పార్ట్‌నర్. పంక్చువాలిటీ అంటే ప్రాణం వాసంతికి... పరమ బోరు శ్యామ్‌సుందర్‌కి. ఎప్పుడు ఎక్కడ వుంటాడో, ఎప్పుడు ఏం చేస్తాడో తనకే తెలియని విధంగా ప్రవర్తిస్తూ వుంటాడు అతను.

మూడో అంతస్తులో ఆగింది వాత్సవ ఎక్కిన ఎలివేటర్. నీట్‌గా వున్న మార్బుల్ ఫ్లోర్...

గోడలకు ఆహ్లాదకరమయిన కలర్స్....తెల్లటి యూనిఫామ్ ధరించిన అటెండర్... చూడగానే ప్లెజెంట్‌గా అనిపించే ఎట్మాస్ఫియర్ వుందక్కడ.

రోజ్‌వుడ్ లాగా కనిపించి మురిపించే ఏపుకర్రతో తయారుచేయబడిన ఒక గది తలుపుల ముందు చిన్న స్టూలుమీద కూర్చుని వున్నాడు అటెండర్. వాత్సవను చూడగానే చటుక్కున లేచి శాల్యూట్ చేశాడు.

"జ్వరం తగ్గిపోయిందా?" అడిగాడు వాత్సవ.

"నిన్న సాయంత్రానికే నార్మల్‌కి వచ్చేసింది సార్" వినయంగా సమాధానం ఇచ్చాడతను.

"ఇవాళ కూడా రెస్ట్ తీసుకుని రేపు వచ్చి వుండాల్సింది" అన్నాడు వాత్సవ సానుభూతిగా.

"ఇంట్లో పనేం లేకుండా కూర్చుంటే బోరు సార్."

ఉబికిరాబోయిన నవ్వును బలవంతంగా అదుముకుంటూ లోపలికి పోయాడు వాత్సవ.

* * * *

కంప్యూటర్ ముందు కూర్చుని తదేకంగా స్క్రీన్ వంక చూస్తోంది వాసంతి. "గుడ్‌మార్నింగ్" అంటూ లేచింది వాత్సవను చూడగానే.

"అర్జెంటుగా ఎటెండ్ కావాల్సినవి ఏమైనా వున్నాయా?" తన గది లోకి పోతూ అడిగాడు వాత్సవ.

"ఉన్నవన్నీ అర్జెంట్‌గా అటెండ్ కావాల్సినవే. పదిగంటలకి మేరీ క్యూబ్ కంపెనీ ఎమ్.డి.తో భేటీ.... పదిన్నరకి పైలాన్ సిమెంట్స్ సెక్యూరిటీ చీఫ్‌తో మాట్లాడాలి. పదకొండు గంటలకి..." అంటూ పెద్ద లిస్టును చదవబోయిన వాసంతిని వెంటనే ఆపేశాడు వాత్సవ.

"వీటన్నిటినీ శ్యామ్‌సుందర్‌కి అప్పగించమని నిన్ననో మొన్ననో నీకు చెప్పినట్టు గుర్తు.... అప్పగించలేదా?" అని అడిగాడు కొంచెం విసుగ్గా మొహం పెట్టి.

అందంగా వుంటుంది వాసంతి... నవ్వితే సొట్టలు పడతాయి బుగ్గలు. ఆ సొట్టలు మరింత ప్రామినెంట్‌గా కనిపించేలా నవ్వింది వాత్సవను కూల్ చేస్తూ.

"ఈ వారం పైవారం తను ఎటువంటి అపాయింట్‌మెంట్‌ని అటెండ్ కావడం లేదని, అన్నింటినీ మీకే ఎలాట్ చేయమని నాలుగు రోజుల క్రితమే శ్యామ్‌సుందర్ చెప్పాడు. మీకంటె మూడు అడుగుల ముందే వున్నాడు" అంది ఆ నవ్వును కంటిన్యూ చేస్తూ.

"దిసీజ్ రిడిక్యులస్... శ్యామ్‌సుందర్‌కి బద్ధకం చాలా ఎక్కువై పోతోంది. ఇలా అయితే మనం గెటాన్ కాలేం" విసుగ్గా అంటూ కుర్చీలో వెనక్కి వాలి కూర్చున్నాడు వాత్సవ. ప్యాంటు జేబులో వున్న సిగరెట్ ప్యాకెట్‌ని తీసి సిగరెట్ వెలిగించుకున్నాడు.

చేతిలో వున్న నోట్‌బుక్‌ని తన టేబిల్‌మీద పెట్టి, పక్కనే వున్న కిచెన్‌లోకి పోయింది వాసంతి.

పదిక్షణాల్లో పసందైన వాసనలు వెలువరించే వేడివేడి కాఫీని ప్రిపేర్ చేసి, వాత్సవ ఎదుట పెట్టింది.

"నెలరోజులనించీ అపాయింట్‌మెంట్స్‌కి అంటెండ్ అయి అయి ఒకటే బోరు కొట్టేస్తోంది వాసంతీ....ఓ వారంరోజుల వరకూ వున్న ప్రోగ్రామ్స్ అన్నింటినీ క్యాన్సిల్ చేసెయ్. ఐవాన్ట్ టు టేక్ సమ్ రెస్ట్" కాఫీని సిప్‌చేసి మెచ్చుకోలుగా తల వూపుతూ అన్నాడు వాత్సవ.

"వారం రోజులు క్యాన్సిల్ చేయడం ఇంపాజిబుల్. అంతగా కావాలంటే ఇవాళ రేపు రెండు రోజులు పోస్ట్‌పోన్ చేస్తాను. అంతకంటే వెనక్కి జరపడం నావల్ల కాదు" నిర్మొహమాటంగా సమాధానం ఇచ్చింది వాసంతి.

వెగటు కలిగినట్లు నొసలు విరిచి, సిగరెట్ కాల్చుకోవటంలో బిజీ అయిపోయాడు వాత్సవ.

* * * *

అతను ఇంకేమైనా చెపుతాడేమోనని క్షణకాలం ఎదురుచూసి, తన సీటు దగ్గిరికి వచ్చేసింది వాసంతి. టేబిల్ మీది ఫోన్‌లో, ఆ రోజు అపాయింట్‌మెంట్స్‌ని క్యాన్సిల్ చేసే పనిలో మునిగిపోయింది.

చివరివరకూ కాలి, చేతివేళ్ళను చురుక్కుమనిపించబోయిన సిగరెట్‌ని యాష్‌ట్రేలో పడేసి కుర్చీలో సర్దుకుని రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాడు వాత్సవ.

దగ్గిర్లో కనిపించిన ఒక ఫైలును తెరుస్తూ "శ్యామ్ ఎక్కడున్నాడో ట్రేస్ చెయ్యి వాసంతీ ! ఇవాళ సాయంత్రం ఒక ప్రోగ్రామ్‌కి అటెండ్ అవ్వాల్సిన పని వుంది. బహుశా తను మర్చిపోయివుంటాడు" అంటూ వాసంతికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు వాత్సవ.

అపాయింట్‌మెంట్స్‌ని క్యాన్సిల్‌చేసే పనిని వదిలిపెట్టేసింది వాసంతి. శ్యామ్‌సుందర్ దగ్గిర వుండే మొబైల్‌కి రింగ్ ఇవ్వడం మొదలు పెట్టింది.

మొదలు పెట్టడం అనేమాటలో అతిశయోక్తి ఎంతమాత్రమూ లేదు. ఎన్నిసార్లు రింగ్ ఇచ్చినా అతని మొబైల్ నుంచి ఒక్కటే సమాధానం వినవస్తోంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1252](http://kinige.com/kbook.php?id=1252)**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**